విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 21, ఏప్రిల్ 2024 4పేజీలు



అక్రమమైతే... ఫిర్యాదు చేయండి

- అందుబాటులో సీ విజిల్ యాప్ - వంద నిమిషాల్లోనే చర్యలు

విశాలాంధ్ర - కొండాపురం :: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలై నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికలవేళ తాయిలాలు మామూలు అయ్యాయి. ఎన్నికల్లో అక్రమాలు, ప్రలోభాలను పూర్తిస్థాయిలో కట్టడి చేయడం ఎన్నికల సంఘానికి కత్తి మీద సాము లాంటిది. ఎన్నికల నిబంధనలను సక్రమంగా అమలు చేసేందుకు ఎన్నికల సంఘం ప్రజల భాగస్వామ్యం తీసుకుంటుంది.ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన సీవిజిల్ యాప్ ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రంగా మారనుంది. ఎన్నికల్లో జరిగే ఎటువంటి ఉల్లంఘనలైనా ఈ యాప్ ద్వారా ప్రజలు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటారు. డౌన్లోడ్ ఇలా... ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ఉన్నవారు ప్లే స్టోర్ నుంచి సీవిజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఫిర్యాదు చేయడం ఇలా ... ఎన్నికల నియమావళి ఉల్లంఘనల ఫోటో, వీడియో , ఆడియో రూపంలో యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. లోకేషన్ ఆన్ చేసి ఫిర్యాదు చేయాలి. వ్యక్తిగత వివరాలతో ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు స్థితిని తెలుసుకోవచ్చు. వ్యక్తిగత వివరాలు ఇవ్వకుండానూ ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతారు. ఫిర్యాదు అంశాలు ఇవీ... ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం, మత్తు పదార్థాల పంపిణీ,డబ్బు, ఇతర వస్తు సామాగ్రి పంపిణీ ,ఓటర్లను తరలించడం, అనుమతి లేకుండా వాహనాలను వినియోగించడం, గడువు సమయం ముగిసిన తర్వాత ప్రచారం చేయడం,ఓటర్లను భౌతికంగా, మానసికంగా భయపెట్టడం,ఫేక్ వార్తలు, చెల్లింపు ప్రకటనలు.. ఇలా ఎటువంటి నియమావళి ఉల్లంఘనలైనా ఫిర్యాదు చేయవచ్చు. యాప్ ఇలా పనిచేస్తుంది... అప్లోడ్ చేసిన ఫిర్యాదుపై 100 నిమిషాల వ్యవధిలో చర్యలు తీసుకునే విధంగా ఈ యాప్ రూపొందించారు. మొదటి 5 నిమిషాలలో జిల్లా ఎన్నికల అధికారి స్థానిక అధికారికి సమాచారం అందజేస్తారు. తర్వాత15 నిమిషాల వ్యవధిలో తనిఖీ బృందం సంబంధిత ప్రాంతానికి చేరుకుంటుంది. అనంతరం 30 నిమిషాల వ్యవధిలో ఫిర్యాదు పై చర్యలు సిఫార్సు చేస్తారు. తరువాత 50 నిమిషాల వ్యవధిలో రిటర్నింగ్ అధికారి ఫిర్యాదును పరిష్కరిస్తారు. సంఘటన స్థలం నుంచే... పాత ఫొటోలు, పాత వీడియోలతో ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం కుదరదు. ఈ యాప్ ఘటన జరిగిన స్థలం నుంచే వినియోగించాలి.

మూడో రోజు 9 నామినేషన్లు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సార్వత్రిక ఎన్నికలనామినేషన్ల ప్రక్రియలో మూడోరోజుశనివారంజిల్లావ్యాప్తంగా9 నామినేషన్లు దాఖలయ్యాయి. కావలి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా విజయభాస్కర్ రెడ్డి, రాచూరు వెంకట సుబ్బారావు ఇండిపెండెంట్,¬ ఒవల్సనరీ సోషలి స్టార్టీ అభ్యర్థిగా గోసాల రవికాంత్ ఒక్కొక్కసెట్టు నామినేషన్లను, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా గుంజి వెంకటేశ్వర్లు రెండో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారిశీనా నాయక్ కుఅందజేశారు. నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా షేక్ అమీర్ అహ్మద్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వికాస్ కు అందించారు. ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి క్రాకుటూరు పుష్పాంజలి బహుజన సమాజ్ పార్టీ తరపున బహుజన సమాజ్ పార్టీ తరపున ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కుమార్ కు అందజేశారు. కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తరపున ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారిసేదుమాధవన్కుఅందించారు.కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా పొడపాటి శివకుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా అక్కిలగుంట ఇషాక్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి విద్యాధరికి అందజేశారు. ఆత్మకూరు, నెల్లూరు రూరల్, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు. అలాగే నెల్లూరు పార్లమెంట్ కు కూడా ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు. మొత్తంమీదఈమూడురోజుల్లో 23మంది అభ్యర్థులు7అసెంబ్లీ అభ్యర్దులు వున్నారు.

ఎన్నికల ప్రచారాలపై ప్రత్యేక దృష్టి సారించండి

:జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్లు మొదలైన నేపథ్యంలో ఎన్నికల ర్యాలీలు, ప్రచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వైవల్ బృందాలుక్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అభ్యర్థుల నామినేషన్ల సమయాలను తెలుసుకుని ర్యాలీలను వీడియో గ్రఫీ తీయాలని, వ్యయాలను అభ్యర్థుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఎక్సైజ్, జీఎస్టీ, పోలీస్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి మద్యం నిల్వలు, ఉచితాలను, నగదు బదిలీలు గుర్తించి సీజ్ చేయాలన్నారు. ప్రచారాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వివిధ వస్తువుల పంపిణీపై దృష్టి పెట్టాలన్నారు. అన్ని చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేసి ఒక మేజిస్ట్రేట్ ను నియమించాలని చెప్పారు. రాత్రివేళల్లో కూడా తనిఖీలను ముమ్మరంగా చేపట్టి సీజర్స్‌ను పెంచాలన్నారు. గూడ్స్ వెహికల్స్, కంటైనర్లను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోలింగ్ విధులు కేటాయించబడి శిక్షణ పొందిన సిబ్బంది అందరూ విధులకు హాజరుకావాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్ఓ లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డి, పద్మావతి, కన్నమ నాయుడు తదితరులు ఉన్నారు.

తూనికలు, కొలతలు అధికారిపై ఏసీబీ దాడి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు జిల్లా లీగల్ మెట్రాలజీ (తూనికలు, కొలతలు) శాఖలో ఓ ఇన్ స్పెక్టర్ లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. వెంకటసాయి వేయింగ్ సర్వీస్ యజమాని మద్దిశెట్టి వెంకటపతిని ఇన్ స్పెక్టర్ సాయి శ్రీకర్ లంచం డిమాండ్ చేశాడు. దీంతో వెంకటపతి ఏసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం నెల్లూరు టెక్కేమిట్టలోని లీగల్ మెట్రాలజీ జిల్లా కార్యాలయంలో 38వేలు లంచం తీసుకుంటుండగా ఇన్ స్పెక్టర్ సాయి శ్రీకర్ రెడ్ ఏసిబి అధికారులకురెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు.దీంతో అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. అలాగే కార్యాలయంలో పలు ఫైళ్లను ఏసిబి అధికారులు తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. సిబ్బందిని విచారించారు. ఈ దాడుల్లో ఏసిబి డిఎస్పీ శిరీష, సిఐలు శ్రీనివాసులు, ఆంజనేయరెడ్డి, విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరిలో వైసీపీకి షాక్

మన్నేటి ఆధ్వర్యంలో రామలక్ష్మణులు 700 మందితో టిడిపి తీర్థం

వేమిరెడ్డి, కాకర్ల సేవలు మరువలేనివి :టిడిపి నేతలు

విశాలాంధ్ర-ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి పట్టణానికి చెందిన మట్ల రామలక్ష్మణులు తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన కార్యాలయం నందు నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. బీసీ వర్గానికి చెందిన రామలక్ష్మణులు తమ సొంత నిధులతో పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో మంచినీటిని సరఫరా చేస్తూ అపర భగీరథులుగా పేరు తెచ్చుకున్నారు. మట్ల రామయ్య కోడలు ఉదయగిరి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. వీరి ఆధ్వర్యంలో అనేక వాహనాలలో పార్టీ కార్యాలయానికి చేరుకుని సుమారు 700 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరితోపాటు తిరువాయి పాటీ రామచంద్రయ్య తోకల కొండయ్యలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా ఉదయగిరి పట్టణానికి చెందిన గౌసియా ఆధ్వర్యంలో ఖాజా బి జహీర్ మేరా బి గొల్షన్ జమీర్ సయ్యద్ నవాజ్ సుభాని జపిర్ తో కలిపి 50 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.దీంతో ఉదయగిరిలో వైసీపీకి భారీగా గండి పడింది.ఉదయగిరి నుంచి వచ్చిన వారందరికీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోనికి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాన్ని గత సంవత్సరం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ప్రారంభించా మన్నారు. సరిగ్గా ఒక సంవత్సరం కాలం పూర్తయిం దన్నారు. 29 వేల

లోపలి పేజీలలో....

పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ప్రభుత్వం రావాలి :విజయసాయిరెడ్డి ..4లో

చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి ..4లో

నామినేషన్ దాఖలు చేయనున్న ఇంటూరి .. 3లో

ఇంటూరి నాగేశ్వరరావుని కలిసిన బిజెపి నేతలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ని భారతీయ జనతా పార్టీ నాయకులు కందుకూరులోని టిడిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు కలిసి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈనెల 23వ తేదీన జరిగే నామినేషన్ కార్యక్రమానికి రావాలని నాగేశ్వరరావు వారిని ఆహ్వానించారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చేవూరి వినయ్ నారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా కో-కన్వీనర్ చల్లా హనుమారెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, కందుకూరు పట్టణ అధ్యక్షులు వరప్రసాద్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం తదితరులు నాగేశ్వరరావు ని కలిశారు.

తెదేపాలో చేరిన వైసీపీ సర్పంచ్

విశాలాంధ్ర-ఉదయగిరి: దుత్తలూరు మండలం బండ కింద పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అంకినపల్లి రమేష్ రెడ్డి తో పాటు గ్రామంలోని 100 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి రమేష్ రెడ్డి తో పాటు గ్రామస్తులు అందరికీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరత్నం మాదాల రామచంద్రయ్య అంకినపల్లి విజయమ్మ అంకినపల్లి ఓబుల్ రెడ్డి మల్లంపాటి గురవయ్య నాయుడు చీకుర్తి రవీందర్ బాబు చేదర్ల మల్లికార్జున పాములపాటి సుబ్బరాయుడు బిజెపి నాయకులు చుండి హరి గోపాల్ రెడ్డి మల్లంపాటి గురవయ్య నాయుడు పులివర్తి వెంకటేశ్వర్లు దుంపలగడ్డ రవికుమార్ మాదాల తిమ్మయ్య పూర్ణచంద్రరావు ఉండేల గురువారెడ్డి అన్నపురెడ్డి వెంగళరెడ్డి లింగాలదిన్నె నాగిరెడ్డి చంద్రా అబ్బాయ నాయుడు కందుకూరు వెంకటేశ్వర్లు అంకినపల్లి జయకుమార్ లెక్కల నవీన్ తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రెండు లారీలు ఢీ :ఒకరు మృతి

విశాలాంధ్ర -మర్రిపాడు: నెల్లూరు ముంబై జాతీయ రహదారి నందవరం సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బెంగుళూరు నుండి నెల్లూరుకు చికెన్ వ్యర్ధాలను తరలిస్తున్న లారీ మరొక లారీ వేగంగా ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో బొగ్గు లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయి ప్రాణాలతో కొట్టుమిట్టాడు. 108 సహాయంతో లారీ క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డ చికెన్ వ్యర్థాలతో పడటంతో దుర్వాసన వీచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎన్నికల సందర్భంగా పలు దిక్కుల చెక్ పోస్టులు ఉన్నా యదేచ్ఛగా ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు చికెన్ వ్యర్థాలు రవాణా సాగుతుంది. చికెన్ వ్యర్ధాల అక్రమ రవాణకు అడ్డుకట్ట వేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. గాయపడిన లారీ డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

పోతుల రామారావుతో ఇంటూరి భేటీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: మాజీ శాసనసభ్యులు పోతుల రామారావుతో కందుకూరు నియోజక వర్గ టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈనెల 23.వ తేదీ జరిగే తన నామినేషన్ కార్యక్రమానికి హాజరుకావాలని రామారావును ఇంటూరి అభ్యర్థించారు. అందుకు సానుకూలంగా స్పందించిన రామారావు రాబోయే ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలు, ఇతర విషయాలపై కొన్ని సూచనలు, సలహాలు చేశారు.

కందలేరులో ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని కండలేరు డ్యాం లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశా లలో శనివారం ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఆంగ్ల ఉపాధ్యాయులు కొండూరు సుబ్బా రావు, బ్యాలా సుహాసిని ఆధ్వర్యం లో ప్రధానోపాధ్యాయుని పి.సుబ్బు లక్ష్మి ప్రోత్సాహక సహకారంతో ఘ నంగా నిర్వహించినారు. ఈ సంద ర్భంగా ఆంగ్ల భాష ప్రాముఖ్యత ను పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ వేడుక లలో పాఠశాలలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

విష్ణువర్ధన్ రెడ్డి రాకతో చామదలవైసీపీ లో జోష్

విశాలాంధ్ర-జలదంకి: అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రాకతో జలదంకి మండల వైసీపీలో జోష్ పెరిగింది. చామదల వైసిపి నేతలతో పాటు, పార్టీల కు అతీతంగా విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి విజయ సంకల్ప యాత్ర చామదల, వేణుగోపాల పురం, ఆదిరెడ్డి పాలెం ,జలదంకి పంచాయతీ పరిధిలోని అప్పారావు తోట, నెహ్రూ నగర్ గిరిజన కాలనీ, టంకం వారి పాలెం గ్రామాలలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాకం విజయసాయిరెడ్డి లకు ఓట్లు వేసి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని, మాట తప్పని ముఖ్యమంత్రి వైయస్ జగనన్న అని, అలాంటి నాయకుని మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాలంటే వైఎస్ఆర్సిపి పార్టీని ఆశీర్వదించాలని విష్ణువర్ధన్ రెడ్డి,రాజగోపాల్ రెడ్డిలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పలు సమస్యలను వారి దృష్టికి ప్రజలు తీసుకురాగా వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని, వైసిపి అధికారంలోకి రావడంతోనే అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, సమస్యలు తీరుస్తామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. బ్రాహ్మణ కాక గ్రామానికి చెందిన ద్రోనాదుల రవీంద్రారెడ్డి, వేలమూరి మహేశ్వర్ రెడ్డి, వాకా సుబ్బారెడ్డి తదితరులు టిడిపి పార్టీ నుంచి వైయస్సార్సీపీలోకి చేరారు. మేకపాటి, కాటంరెడ్డి లు వారికి వైసిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అనుచరులు వేలమూరి నరోత్తమ రెడ్డిని వైసీపీలోకి రావాల్సిందిగా కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు. నరోత్తమ రెడ్డి ఇంటికి వెళ్లిన వారు నరోత్తం రెడ్డితో పలు విషయాలపై చర్చించారు. జలదంకి మండలానికి చెందిన గొట్టిపాటి శ్యామ సుందర నాయుడుని విష్ణువర్ధన్ రెడ్డి రాజగోపాల్ రెడ్డిలు కావలి లోని శ్యామసుందర నాయుడు ఇంటి కి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో జలదంకి, మండలం పార్టీ కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, చామదల సర్పంచ్ పలుకూరి సీతారావమ్మ, ఎంపీటీసీలు పసుపులేటి అమరావతి,దేవరపల్లి విజయ్, పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్ మోహన్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచ్ లు గందు వెంకారెడ్డి, రావి ప్రసాద్, తమ్మినేని సతీష్, బోడి మల్ల కృష్ణారెడ్డి, నాయకులు వంటేరు పెద్ద లక్ష్మీనరసారెడ్డి, చిన్న లక్ష్మీ నర్సారెడ్డి, పసుపులేటి ప్రసాద్, ఒంటేరు రామచంద్రారెడ్డి, దేవరపల్లి రఘురామిరెడ్డి, కోర్సపాటి రామిరెడ్డి, అన్నా రెడ్డి చంద్రారెడ్డి, గుమ్మిడి రమేష్, పార్టీ కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

7వ వార్డులో ఇంటూరి సౌజన్య ప్రచారం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య కందుకూరు పట్టణంలోని 7వ వార్డు విజయబాలాజీ కళ్యాణ మండపం, పోలీస్ పెట్రోల్ బంక్ ఉత్తరం వైపు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ, వచ్చేనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో... కూటమి తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. కందుకూరు నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలతో ఏమాత్రం సంబంధం లేకుండా, కందుకూరును నెల్లూరు జిల్లాలో కలిపారని ఇంకా నియోజకవర్గంలోనే పరిశ్రమలు స్థాపించి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. ఈ ప్రచార కార్యక్ర మంలో వార్డు అధ్యక్షుడు షేక్ గౌస్ బాష, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, స్థానిక నాయకులు షేక్ మహబూబ్ బాషా, రాబి, మర్రిపూడి శ్రీను, బిజెపి నాయకులు ఉన్నం భాస్కర్, దివి వెంకటేశ్వర్లు, చల్లా హరిబాబు, చెరుకూరి కోటేశ్వర రావు, బెజవాడ శ్రీను, నారాయణ, షేక్ హఫీజ్, సయ్యద్ ముస్తఫా, సయ్యద్ జమీర్, షేక్ భాష, షేక్ రహంతుల్లాషా, షేక్ ముస్తఫా, షేక్ అబ్దుల్ అజీమ్, షేక్ రసూల్ భాష, షేక్ సమీర్, షేక్ యుసుఫ్, షేక్ ఖాదర్ బాషా, షేక్ భాషావలి, కందుకూరు నియోజక వర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పట్టణ బిజెపి అధ్యక్షులు మన్నెపల్లి వరప్రసాద్ రావు, ప్రవీణ్ కుమార్, ముప్పవరపు వేణు,మచ్చ మనోహర్, గుమ్మ శివ, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీ రాజ్యం, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

700 మందితో టిడిపి తీర్థం

(మొదటి పేజీ తరువాయి) మందికి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ్టేటిడిపి నేతలు మాట్లాడుతూ ప్రజా సేవకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ అని వారి సేవలు ఉదయగిరి ప్రాంతానికి ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసే తెలుగుదేశాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి వింజమూరు ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఉదయగిరి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి మాజీ జడ్పిటిసి ఎం వెంకటరెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిచల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కలిగిరి మండల కన్వీనర్ బొజ్జం వెంకటకృష్ణారెడ్డి సుబ్బారెడ్డి ఎల్సి రమణారెడ్డి గరిమెన పెంట ఓబుల్ రెడ్డి గూడూరువెంకటేశ్వర్లు రావు ఓబులాపురం ప్రసన్న కుమార్ పూసల వెంగపనాయుడు వనిపెంట సుబ్బారెడ్డి కొండాపురం మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం వింజమూరు జనసేన అధ్యక్షులు బందారు సత్యనారాయణ జనసేన ఇంచార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

సాగరంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-అనంతసాగరం : పేద ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలతో పాటు రాష్ట్రఅభివృద్ధి సీఎం జగన్ తోనే సాధ్యమని అనంతసాగరం మండల సీనియర్ నాయకులు బట్రెడ్డి జనార్దన్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో బీసీ కాలనీలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను ఏ ఒక్కరు మర్చిపోలేదని, ఏ ఇంటికి వెళ్లిన ఏ గడపకి వెళ్లిన వారి యొక్క హర్షాన్ని ఆమోదాన్ని తెలియపరుస్తున్నారని, మేకపాటి విక్రం రెడ్డి హయాంలో ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తూ సంక్షేమాన్ని కొనసాగించడానికి ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బి.జే.ఆర్ కోరారు. ఇదిలా ఉండగా బట్రెడ్డి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మేకపాటి స్వగృహం నందు స్థానిక మండల జనసేన మరియు టిడిపి మైనారిటీ నాయకులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో40 కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మేకపాటి అందరినీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాలకొండలో లక్ష్మీనరసింహ స్వామి సేవలో
ఎమ్మెల్సీ తోమాటి మాధవ దంపతులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలో అయ్యవారి పల్లి పంచాయతీలో మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూ మాటి. మాధవరావు దంపతులు శ్రీ మాల్యాద్రి లక్ష్మి స్వామి సేవలో పాల్గొన్నారు వారికి ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ శంకర్ నరసింహాచార్యులు పూజలు చేసి సత్కరించారు ఆలయ పరిసర పరిసరాలను పరిశీలించారు ప్రకృతి సంపద ఆలయ ప్రాంతంలో ఉట్టిపడేలా ఉందని ఆయన కొనియాడారు.

వెంకటగిరి నియేజక వర్గ ఎంఎల్ఏ అభ్యర్ధిగా
ఎంఆర్ పి ఎస్ కొండాపురం వేంకటేశ్వర్లు

విశాలాంధ్ర-రాపూరు : వెంకటగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి గా ఏపి ఎంఆర్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి వేంకటగిరి నియేజక వర్గ ఇంచార్జీ కొండాపురం వేంకటేశ్వర్లు ఈ నేల 24 వతేది నామినేషన్ వెయును న్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఏపి ఎంఆర్ పి ఎస్ ఉపాధ్యక్షులు కదిరి వేంకటేశ్వర్లు విలేఖర్ల సమావేశంలో తెలియజేసారు. ఈనెల 24వ తేది ఎంఎల్ఏ అభ్యర్థిగా నామినేష న్ వెయడం జరుగుతుందనిఅంద రికి ఆహ్వానం పలుకు తున్నామని తెలియజెసారు.

కామన్ సివిల్ కోడ్‌పై చంద్రబాబు సమాధానంచెప్పాలి: విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ముస్లీం, క్రిస్టియన్ల మనోభావాలకు వ్యతిరేకి చంద్రబాబు ఆయన్ను నమ్మి టీడీపీకి ఓట్లేస్తే మతవిశ్వాసాల్ని దెబ్బ తీసుకున్నట్టే మతతత్వ బీజేపీతో జతకట్టిన ఆయన యూనిఫాం సివిల్ కోడ్‌కు అనుకూలమా.? వ్యతిరేకమా? 24 గంటల్లోగా దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలని విజయసాయి రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ మనుక్రాంత్‌రెడ్డి జగన్ సమక్షంలో వైఎస్ఆర్‌సీపీలో చేరారు. నిగర్వి, పట్టుదల గల నాయకుడు మనుక్రాంత్‌రెడ్డి జనసేన పార్టీలో నిస్వార్థంగా పనిచేశారు. అక్కడ అనుభవంతో ఇవాళ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషం అన్నారు. ఆయనకు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ సముచితమైన స్థానం కల్పిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి హామీనిచ్చారు. ఈ నేపథ్యంలో ఈపరిణామాలన్నీ చాలా శుభపరిణామాలు గాభావిస్తున్నామన్నారు. తమ లక్ష్యం 175 అసెంబ్లీ 25 ఎంపీ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యమన్నారు. జనసేన పార్టీ గతి పట్టడానికికి కారణం చంద్రబాబే. కేవలం 21 సీట్లను జనసేనకు విదిల్చి.. ఆపార్టీ తరఫున ఎవరు పోటీచేయాలనేది కూడా తెలుగుదేశం పార్టీ నిర్దేశిస్తే ఇక, ఆపార్టీఎందుకు? ఆ పార్టీ అధినేత ఎందుకు? అని మనుక్రాంతి రెడ్డి అన్నారు. తనలాంటి యువకులు జనసేన మీద ఎంతో ఆశలు పెట్టుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ట్రాప్‌లోనే జనసేన పార్టీ అధినాయకత్వం పడిపోయింది దాదాపు 6ఏళ్లు కష్టపడి జిల్లాలో పార్టీని నడిపింది ఎందుకు.? తనకోసం ఇన్నాళ్లూ ప్రయాణించిన వారందరికీ సీట్లు లేకపోవడంపై తానేం సమాధానం చెప్పాలన్నారు.

టీడీపీ అవినీతి అరాచకాలపై పోరాడాం

2019ఎన్నికల్లో టీడీపీని ఉద్దేశించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టీడీపీ కుంభస్థలాన్నే కొట్టాలన్నాడు. ఎక్కడా టీడీపీకి డిపాజిట్లు కూడా దక్కకూడదని పోరాడాం. 2014లో చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో హామీల్లో కనీసం 10 శాతం కూడా వాళ్ళు పూర్తిచేయలేదు. పచ్చిఅవకాశవాదిచంద్రబాబుమాయమాటలతో ప్రజలను బురిడీకొట్టించే చంద్రబాబునీనమ్మడానికివరూ సిద్ధంగా లేరు.మనుక్రాంత్‌రెడ్డి వైఎస్ఆర్‌సీపీలోకి రావడం చాలా సంతోషం అని ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో పాటు పలువురు వైసిపి జిల్లా నాయకులు నగర నాయకులు పాల్గొన్నారు

వాలింటర్‌ల రాజీనామాలు

విశాలాంధ్ర -ఉలవపాడు : మండల పరిధిలో వాలింటర్ ల రాజీనామాలు కొనసాగుతున్నాయి.ఇప్పటికే సుమారు 30 మందికి పైగా వాలింటర్ లు రాజీనామాలు చేసారు. ఈరోజు పెద్ద పట్టపుపాలెం పంచాయతీ పరిధిలో మరో ఇద్దరు తమ రాజీనామా పత్రాలను కార్యదర్శి మాలకొండయ్యకు అందజేశారు. నిన్నటి వరకు కార్యకర్తలు,పార్టీ అభిమానులు అని కొందరిని తమ పార్టీ నాయకుల వద్దకు తీసుకుపోయి కండువాల కప్పించే పనిలో ఉన్న ఇరు పార్టీల వారు దృష్టి వాలింటర్‌లపై పెట్టారు. ఇప్పుడు వాలింటర్ ల పై వత్తిడి పెరగడంతో అయోమయంలో ఉన్నారు.

ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -రాపూరు : జాతీయ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను చెన్ను తిరుపాల్ రాష్ట్ర ఎస్‌సి సేల్ కార్యనిర్వహక కార్యదర్శి పంచగళ్ళ రత్నయ నివాసంలో శనివారం తిరుపాల్ రెడ్డి చేతులు మీదుగా కెక్ కట్ చెసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్ల మెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కొండ్లపొడి రాఘవరెడ్డి, తిరుపతి పార్లమేట్ జిల్లా అధికార ప్రతినిధి శివరామకృష్ణ, పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మండల నాయకులు నల్లపడ్ల రమ ణారెడ్డి,మూరం రెడ్డి మధుసూధన్ రెడ్డి,స్వీట్ చాంద్ బాషా, సమయం ప్రసాద్, సంజీవ్ రెడ్డి, పచ్చి గళ్ళ వేంకటేశ్వర్లు, మండల తెలుగుదేశం నాయకులు, స్థానిక న్యాయకులు , కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

నామినేషన్ దాఖలు చేయనున్న ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఈనెల 23.వ తేదీ ఉదయం 10:30 కు తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెదేపా జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు ఈరోజు 74.వ జన్మదినం జరుపుకుంటున్న నేపథ్యంలో ఆయన ఆయురారోగ్యాలతో రాష్ట్ర సంక్షేమం కోసం రెట్టింపు ఉత్సాహంతో పనిచేసేలా ఆ దేవదేవుడు ఆశీర్వదించాలని ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 74 జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైనటువంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అనేక అభివృద్ధి ,సంక్షేమ పథకాలతో పాటు, పారిశ్రామికరణ కూడా చేసిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకొల్లు కోదాడ రామయ్య, ఎల్లం గారి చిన్న రమణయ్య, ఈదురు రామ్మోహన్ రెడ్డి, ఎల్లయ్య, రవి, దుర్గ, కృష్ణయ్య, భాస్కర్, చిన్న పాల్గొన్నారు.

రాపూరు గ్రామదేవత జాతరలో పూలంగి సేవ

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ కోలుపు (జాతర) వేడుకలు రాపూరు మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత శ్రీ రాపూరమ్మ తల్లి కోలుపు వేడుకలు శుక్రవారం నుండి 3 రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో శనివారం అమ్మవారికి పలురకాల పుష్పాలతో పూలంగి సేవ, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం గ్రామంలోని యాదవుల గంగ పెట్టి యువత ఉత్సాహంతో సంబరాలతో ఊరేగింపు, సంస్కృతిక కా ర్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 7 గం గ్రామ పొంగళ్ళు, సాయంత్రం అమ్మవారి గ్రామోత్స వం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు: మామిళ్ళపల్లి

విశాలాంధ్ర-కొండాపురం :: కొండాపురంలోని స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి యారవ కిష్టయ్య క్లస్టర్ ఇంచార్జ్ చెరుకురి వెంకటాద్రి నాయుడు సర్పంచ్ బద్దిపూడి మాచర్ల తెలుగు రైతు అధ్యక్షుడు పోలి లేని రమేష్ నర నారాయణ నర చెంచులు అల్లిక మధు కొండాపురం ఉపసర్పంచ్ వేములపాటి మణికుమార్ తదితరులు ఉన్నారు.

జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొడపాటి శివకుమార్ (చక్రి) నామినేషన్ దాఖలు చేశారు. గవర్నమెంట్ ఆసుపత్రి నుంచి యువతతో ర్యాలీగా బయలుదేరి టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగించారు. ప్రజా సమస్యల కోసం కృషి చేస్తానని పొడపాటి శివకుమార్ తెలియజేశారు.

రెడ్ క్రాస్ సెంటర్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా చంద్రబాబు సేన అధ్యక్షులు గుమ్మడి పూడి కల్యాణ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సెంటర్లో దివ్యాం గులకు పండ్లు, బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు లాంటి నాయకుడు రాష్ట్రం అభివృద్ధి చెందాలని తపన పడేవ్యక్తి నిండు నూరేళ్ళుబాగుండాలని కోరుకుంటు పాలనలో ఓ విజన్ నిర్ణయించుకొని దాని చేరుకోడానికి నిరంతరం కృషి చేసే వ్యక్తి చంద్రబాబు వారు భవిష్యత్తులో దేశ ప్రధానిగా చూడాలన్నదే తమ కోరిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలూరు రాజ, బిసిసెల్ నగర ఉపాధ్యక్షులు లక్ష్మీప్రసాద్, దుష్యంత్, అనిల్చిరంజీవి,వర్మ, రెడ్ క్రాస్ కమిటీ అడ్వైజర్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు

అగ్నిమాపక పరికరాల ప్రదర్శన

విశాలాంధ్ర-రాపూరు : అగ్నిమాపక వారోత్సవాలలో చివరి రోజైన శని వారం అగ్నిమాపక కేంద్రంలో 14 వ తేది నుండి 19 వ తెలియ వరకు జరిగిన కార్యక్రమాలను గూర్చి మననం చెసుకోని వచ్చిన ప్రజలకు అగ్నిమాపక పరికరాల గురించి తెలియ జేయడం జరిగిందని ఫైర్ స్టేషన్ ఆది కారి కుప్పయ్య తెలియజేసారు. ఈ కార్యక్రమములో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.సిబ్బందితో కలిసి వారోత్స వాలను విజయవంతం చెసామని తెలియజెసారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-మర్రిపాడు: ఈనెల 14 నుండి అగ్ని మాపక వారోత్సవాలు సు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. శనివారంతో వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారులు, సిబ్బంది మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మండలం లోని ప్రజలను ఆహ్వానించి ఈ వేసవిలో జరుగుటకు ఆస్కారం ఉన్నందున అప్రమత్తం చేస్తూ,అగ్నిప్రమాదలు గురించి వివరించి,నివారణ మార్గాలు తెలియజేసారు. అగ్ని ప్రమాదాలు నివారించు విషయాలు తెలుపు కరపత్రాలను ఈ వారం రోజులు పాటు పంపిణి చేయడం జరిగిందని అగ్ని మాపక అధికారులు తెలిపారు.అగ్ని మాపాక సిబ్బంది నిర్వహించిన ఈ కార్యక్రమంతో ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

మాలకొండ ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయంగా రూ 7, 72,000లు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లె పంచాయతీలో వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆదాయము వీధిరూపాలలో రాబడి రూ 7.72000 వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలియజేశారు

విద్యుత్ లైన్‌ల కింద పంట వ్యర్థాలను తగులబెట్టొద్దు

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలో 400 కె.వి 765 కే.వి విద్యుత్తు లైన్లో కింద పంట వ్యర్థాలను తగలబెట్టకూడదని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విద్యుత్ జనరల్ మేనేజర్ ఆర్. రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విజయవాడ, నెల్లూరు 1,2,3,4, ముత్తుకూరు, పొద్దుటూరు ,ఆత్మకూరు, వింజమూర్, మండలంలో ఈ విద్యుత్తు లైన్లో వెళ్ళిపోతున్నాయి, వేసవికాలంలో ఈ విద్యుత్ కింద మంటలు పెడితే విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. రైతులు ఈ విషయం గ్రహించి తమకు సహకరించవలసినదిగా కోరారు.

రాష్ట్ర స్థాయి ప్రేరణ ఉత్సవ్ పోటీలకు మల్లీశ్వరి ఎంపిక

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలం గోనుపల్లి గ్రామం లోని ఉన్నత పాఠశాల విద్యార్థిని మల్లీశ్వరి ఈ నెల 19 వతేదిన నవోదయ విద్యాలయం కృష్ణాపురం మర్రిపాడు మండలం నందు జరిగిన "ప్రేరణ మహో త్సవం"జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పాఠశాల 9వ తరగతి విద్యార్థిని చిన్నారి డి.మల్లీశ్వరికి అభినందనలు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆచార్య నాగేంద్ర కుమార్ మాట్లాడుతుజిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు యామిని, మణికంఠ, కామాక్షి, లక్ష్మీదేవిలకు అభినందన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇంతటి ఘనత సాధించినందుకు కృషి చేసిన భాగ్యలక్ష్మికి అందుకు సహకరించిన విజయలక్ష్మికి శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్ఎస్ఆర్‌లో ఎన్ఈపి 2020పై వర్క్ షాప్

విశాలాంధ్ర- బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోగల రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వర్డే నేషనల్ ప్రోగ్రాం ఆన్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 మరియు అవుట్ కంబేస్డ్ ఎడ్యుకేషన్ అనేటైటిల్ తో ఒక్కరోజు జాతీయ స్థాయిలో విద్యా వ్యవస్థలో వచ్చినటువంటి మార్పులను గురించి వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రోగ్రాంకి రిసోర్స్ పర్సన్‌గా కేవీఎల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ మరియు డీన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కొణిజేటి రామకృష్ణ ఈ ప్రోగ్రాంలో పాల్గొని ఎన్ఈపి 2020 మీదను మరియు ఓబిఈ మీద ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో రిసోర్స్ పర్సన్ జాతీయ విద్యా విధానం లో వచ్చిన మార్పులకి 2020 కి ముందు విద్యా బోధనలో గల తేడాలు, ఇష్యూస్, ఛాలెంజెస్ మరియు ప్రాబ్లమ్స్ గురించి ఉదాహరణలతో వర్క్ షాప్‌కు హాజరైన అధ్యాపకులకు వివరణాత్మకంగా వివరించారు. అలాగే అవుట్ కం బేస్ ఎడ్యుకేషన్ మీద మధ్యాహ్నం సెక్షన్ లో ఉదాహరణలతో వివరించారు. ఈ వర్క్ షాప్ కు వివిధ ప్రాంతాల నుండి దాదాపు 200కు పైగా అధ్యాపకులు హాజరయ్యారని వర్క్ షాప్ కన్వీనర్ తెలిపారు. తదనంతరం ఈ ప్రోగ్రాం కి హాజరైన పార్టిసిపెంట్స్ అందరికీ సర్టిఫికేట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఎస్ డి ముజాహిద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ లక్ష్మి, ఏవో ఆర్ వి రమణారెడ్డి అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టిసిపెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : సర్వేపల్లి నియోజక వర్గం, పొదలకూరులో జరిగే ప్రజాగళం బహిరంగ సభకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడుకు నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కాకాని పూజితమ్మకు బొమ్మిరెడ్డి సోదరులు ఘన స్వాగతం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు లో రెండవ రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజితమ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ భూమిరెడ్డి హరిగోపాల్ రెడ్డి, ఆయన సోదరుడు బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డిలు భారీ గజమాలతో పూజితమ్మకు స్వాగతం పలికారు. శనివారం మనుబోలు పంచాయతీ పరిధిలో రెండవ రోజు కమసల్లోళ్ల మిట్ట. గమ్మలపాళెం. కె. ఆర్. పురం ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించినారు. మూడవ సారి సర్వేపల్లి శాసనసభ్యునిగా తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,సర్పంచ్ పద్మమ్మ, భాస్కర్ గౌడ్, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, సాయి మోహన్ రెడ్డి, కిషోర్ నాయుడు, అనమాల ప్రభాకర్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, ముంగర రవీంద్ర రెడ్డి ,కోటేశ్వర గౌడ్, వెంకటరమణయ్య గౌడ్, గిద్దండి రమణయ్య, తుపాకిగిరి, వైయస్సార్ జిల్లా సేవాదళ్ సెక్రెటరీ గుంజి రమేష్, వైయస్సార్ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు ,అభిమానులు, భారీగా పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ప్రభుత్వం రావాలి:విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పేద,బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్సీపీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారునెల్లూరుసిటి నియోజకవర్గం 6వడివిజన్, శెట్టిగుంట రోడ్డులోవి జయసాయిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్‌లు ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారం 8,10,15వ డివిజన్ల మీదుగా సాగించారు. ఈసందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఈవార్డులలో గత 100 ఏళ్లగా లీజులో ఉన్న భూములకు సంబంధించి 800 కు పైగా కుటుంబాలకు పట్టాలు ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు. న నాడు నేడు కార్యక్రమం కింద బాజీ తోట పాఠశాల అభివృద్ధి చేశామని ఆయన గుర్తు చేశారు.జగనన్న ఇళ్ల పట్టాల పథకం కింద 615 మందికి పట్టాల పంపిణీ జరిగిందని ఆయన తెలిపారు.అదే విధంగా15వ డివిజన్ ప్రజల కోసం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్స్ దొంగల కట్టడికి సీసీటీవీ కెమేరాల ఏర్పాటుకుకృషి చెస్తామని తెలిపారు.ఈ వార్డులలో ప్రజల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చెస్తామని తెలిపారు.స్టీలు ఫ్యాక్టరీ వీధిలో 400 మీటర్ల పొడవున రోడ్ల నిర్మాణం చెపడతామని హామి ఇచ్చారుమినీ బైపాస్ నుంచి బాలాజీ నగర్ ను కలిపేందుకు రహదారుల నిర్మాణానికి కృషి చెస్తామన్నారు. సర్వేపల్లి కాలువకట్ట సుందరీకరణ కోసం అక్కడ ఇళ్ల పట్టాలు పొందిన కుటుంబాలకు రుణాల మంజూరుకు కృషి చెస్తామని తెలిపారు.వాలంటీర్లకు మధ్యపెట్టి టిడిపి వైపుకు లాక్కోవడం శోచనీయమని చెప్పారు. వాలంటీర్ల వ్యవస్థను సమూలంగా తోగించాలన్న ఆలోచన చంద్రబాబుకి వచ్చిందని వివరించారు. వైఎస్ఆర్ సిపి అధికారం కొనసాగితేనే వాలంటీరు వ్యవస్థ కొనసాగు తుందని వివరించారు.వాలంటీరు వ్యవస్థను దెబ్బతీసే కుట్రను తెలుగుదేశం పార్టీ చెసిందన్నారు.మంత్రి నారాయణ నమ్మి టిడిపి వైపు వెళ్లే వాలంటీర్లు మోసపోవడం ఖాయామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు శ్రీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ముక్కాల ద్వారకానాథ్,కిన్నెర ప్రసాద్,కార్పొరేటర్లు మద్దినేని మస్తానమ్మ,కామాక్షమ్మ, కిన్నెర ప్రేమ్ పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి

వసంతోత్సవాలకు అంకురార్పణ

విశాలాంధ్ర -రాపూరు : మండలంలోని పెంచల కోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 అభిషేకం, గం.10.30కి కళ్యాణోత్సవం, మరియు శ్రీవారి వసంతోత్స వాల సందర్భంగా సాయంత్రం గం. 6 గం లకు అనుజ్ఞ, విశ్వక్సేనారాధ న, పుణ్యాహవచనం, రక్షాబంధ నం,మృత్సం గ్రహణం, అంకురా ర్పణ.ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్చ రణలతో వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటు వంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫ రా,అన్నదానం మొదలగు కార్యక్ర మాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి కె.వి.సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వ హించారు.

బీఎస్పీ అభ్యర్థి నామినేషన్

విశాలాంధ్ర- ఉదయగిరి: బహుజన సమాజ్ వాది అభ్యర్థిగా కాకుటూరి పుష్పాంజలి శనివారం నామినేషన్ దాఖలు చేశారు నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ మూడో రోజు నామినేషన్ల స్వీకరణ భాగంగా కలిగిరి మండలం కృష్ణారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఎస్పి అభ్యర్థి కాకుటూరు పుష్పాంజలి నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు

50 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రాజువారి చింతలపాలెం ఎస్సీ కాలనీకి చెందిన ఆరుమళ్ళ చిన మాల కొండయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం సంగంకు చెందిన గంధల నాగేశ్వరరావు (భరత్) ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. శనివారం కావలి టీడీపీ కార్యాలయంలో శివకుమార్, పులి సుధాకర్, పులి రమేష్, నారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరికి టీడీపీ ఎన్ డిఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మా బ్రతుకులు మారలేదని, మా గిరిజనుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. చంద్రబాబు వస్తేనే గిరిజనుల బ్రతుకులు మారుతాయని నమ్మి, కావ్య క్రిష్ణారెడ్డిని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ బలపరిచిన నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరంఉందని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు ఖమ్మం విజయరామిరెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ అన్నారు మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ ఎస్సీ ఎస్టీ నాయకులు కాకి శ్రీనివాసులు ఓబులాపురం ప్రసన్న తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన తహసీల్దార్

విశాలాంధ్ర -మర్రిపాడు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మర్రిపాడు మండలంలోని జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతి వాహనంను క్షుణ్ణంగా పరిశీలిస్తూ సిబ్బంది పర్యవేక్షణలో వీడియో కవరేజ్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను మండల తాహసీల్దార్ సీతారత్నం శనివారం తనిఖీ చేసి వాహనాలను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి వాహనంను క్షుణ్ణంగా పరిశీలించి వీడియో కవరేజ్ చేయవలసిందిగా పోలీసులు, రెవిన్యూ సిబ్బందిని తహసీల్దార్ సీతారత్నం కోరారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన 50 వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదని వాహనదారులకు తహసీల్దార్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.